16 పేజీలు ఆరణా.

R. No. M. 3152.

# జమీన్ రైతు

సంపుటం 9 | శుక్రవారము - నెల్లూరు - 9—9—38. | సంచిక 35

"జమీన్ రైతు"
నిర్భయంగా
నిర్మొగమాటంగా
రైతు పలుకును పలికి
రైతు మాటను జెప్పి రైతు పాటను పాడి
రైతు కష్టాలన్నీ రచ్చలో పెట్టేది.

# యుద్ధాగ్ని

## గ్రేట్ బ్రిటన్ పతనం?

జకోనాటకం:

ఇతర దేశాల

పాత్రలు-

మొన్న జకోస్లోవాకియాను గురించి ఒక నాటకం జరిగింది.

అది నిజంగా నాటకమేగాని ఆ నాటకం ఆడితే ఎలావుంటుందో అని మొదటి రిహార్సలు అయింది. ఆనాటకానికి సూత్రధారుడు హిట్లరుగారు.

కథానాయకుడు కూడా అతడే అన్నమాట.

అటు బ్రిటను- ఫ్రాన్సులు ముఖ్య పాత్రలు వహించాయి. కాని ఆనాటకం అటు ట్రాజెడీ కాలేదు.-

ఇటు కామెడీ కాకుండానే మధ్య లోకంలో వున్నట్టుండి పోయింది.

జకోస్లోవేకియాను హిట్లరు పట్టుకుంటాడనగానే అటు చాంబర్లేను- హాలీఫాక్సు- తన సామ్రాజ్య రక్షణ పోవడానికి హిట్లరు దగ్గరకు పరువులెత్తారు. రాయబారాలు జరిగాయి.

చివరకి ఏదీ జరగకుండానే అంత మయింది.

కాని హిట్లరుమాత్రం బాగా తెలుసుకున్నాడు.

రవి అస్తమించని అఖండ బ్రిటిషు సామ్రాజ్యం నేనంటే హడల్ అని నేడు వృద్ధంచడని గర్వంకూడా.

అంతేగాదు.

బ్రిటిషు రవి అస్తమాద్రిని కరుగుతున్నాడని లాటిదేశాలకు తెలియపర్చాడు.

*   *   *

### రైన్ మీదకాదు జకో అంచుమీద

బాల్డ్విన్ చెప్పినట్లు గ్రేట్ బ్రిటనును రక్షించుకోవలసిన సరిహద్దు రైన్ మీదకాదు జకోస్లోవేకియామీద వున్నదన్నట్లు విశదమయింది.

జకోస్లోవేకియా మీద దాడివెడలడానికి హిట్లరు తన నాజీతత్వం ఫేసిజంతో హుంకరిస్తున్నాడు.

బ్రిటిషు తన యింపీరియలిజంతో దాసోహం అనడానికి సిద్ధంగావుంది.

ఫ్రాంసు తన రిపబ్లికన్ యిజంతో ఎదురుతెన్నులు చూస్తూంది.

రష్యా తన కమ్యూనిజంతో కబర్దార్ అంటూంది.

అని యూరపులో నేడు యిజముల హంగం ప్రబలడం పరపీడన ప్రజలు బలి కావడం జరుగుతూంది.

### యూరపు శాంతి హిట్లరుమీద.

నేడు యూరపులంతా చాల ప్రమాదస్థితిలో వుంది-

అదొక అగ్నిపర్వతం. ఎక్కడనుట్టుకోని యూరపునంతా దహింపచేస్తూందో తెలియదు.

కాని,

జక్ సమస్యమట్టుకు చాల విషమస్థితికివచ్చి రక్తపు పరుల్లో స్నానం చేయడానికి అవకాశం యియ్యడమూ-

1914 వ నాటి యుద్ధం నేడు జరగడం జరుగుతుంది అనడానికి ఎన్నో ఆధారాలు కారణాలున్నాయి!

జకోస్లోవేకియాను మొదట జర్మనీ గెలిచిన తర్వాత బ్రిటను మీదనో ఫ్రాంసుమీదనో దాడివెడలి హఠమార్పి అధికారం స్వీకరించి,

అటు తరువాత ప్రపంచాన్నే ఏలుకుందామనే ఆశాతృష్ణ జర్మనీకివుంది. నేడు కాకపోయినా జర్మనీ జక్ ప్రభుత్వాన్ని వశం చేసుకుంటుంది. గ్రేట్ బ్రిటనుకు ఫ్రాంసుకు పక్కబల్లెంగా మెసలుతూ-

ఆనాడు బ్రహ్మచారులంతా యుద్ధంలో చేరాలని హుకుంచేసాడు హిట్లరు-

నేడు-

యువకులంతా యుద్ధంలో పాల్గొనాలి అంటూ అధికారం చేస్తాడు.

నిజంగా యువశక్తిమీదనే అటు ముసోలినీ- ఇట్లు హిట్లరూ నిల్చున్నారు.

యువశక్తిని బాగా అర్థంచేసుకున్న సర్వాధికారులు కాబట్టే కొంతకాలం వరకు తమ పదవుల్ని పదిలం చేసుకుంటున్నారు.

కాని ఒకనాడు కాకపోయినా యింకోనాడైనా యువకులు తమ శక్తితో ఎంత అమానుష కార్యాలు ఒడిగట్టుకుంటున్నామో తెలుసుకోక మానరు

అప్పుడే యీ నియంతృత్వం- యీ ప్రజాపీడన అంతరించి సామ్రాజ్య సంస్థలు నెలకొనబడతాయి వాటిస్థానే.

## జర్మనీకి బెదరింపు.

లండన్‌లో ట్రేడుయూనియన్ కాంగ్రెసు వారు, లేబరుపార్టీయొక్క నేషనల్ ఎగ్జిక్యూటివ్ వారు, పార్లమెంటు లేబరుపార్టీయొక్క ఎగ్జిక్యూటివ్ వారు బ్లాక్‌పూల్‌లో సభ గావించి జకోస్లోవేకియాలోని విభేదాలను తృప్తికరమగుదానికి జర్మను ప్రభుత్వం ప్రయత్నించుచున్నందున, దీంతో తృప్తిపడక జర్మని జకోస్లోవేకియాపై దండెత్తితే బ్రిటిషు ప్రభుత్వంవారు ఫ్రాన్సు రష్యావారలతో చేరుటకలిసి జర్మనీని ఎదుర్కొంటారని అని బ్రిటిషువారు స్పష్టంగా ప్రకటించాలని తీర్మానించిరి.

## ముసోలినీ పాచికలు

భూమ్యంతరసముద్రం లోతున సామ్రాజ్యాన్ని స్థాపించాలనీ వుద్దేశ్యం. ఇంగ్లండు, జర్మనీలతో మైత్రి కలిగించి, తద్వారా లాభం పొందాలని ఎత్తు. అందుకోసం ఇంగ్లండుతో ఒడంబడిక చేసుకొన్నాడు.

స్పెయిన్ యుద్ధంలో ఫ్రాంకోకు సహాయం చేయనని చెప్తూనే దొంగతనంగా సహాయం చేస్తున్నాడు. ఇటులచేయడం గురించి బ్రిటిషు రాయబారి అక్షేపించాడు కాని దానికి ఇటలీకట్టు ప్రత్యుత్తరంలేదు. కలహ రాజ్యాలన్నీ ముసోలినీని కేడించుచున్నది. స్పెయిను విషయంలో తాటస్థంగా వుండడం ముసోలినీకి యిష్టంలేదు. కాని ఇతని బెదరింపులకు ధాంబర్లేను లొంగలేదు. స్పెయినులో తాటస్థ్యంగా వుంటేనే తప్ప యింగ్లండుతో గావించుకొన్న ఒడంబడిక అమలు జరుగనీకి వీలులేదు. ఈ చిక్కులలోపడి వున్నాడు ముసోలినీ.

## 25 వేల చైనా సైనికులు హతులగుట.

ఆగస్టు నెల 27 వ తేదీ నుండి యిదీవరకు జరిగిన యుద్ధంలో 25 వేల చైనాసైనికులు హతులైరని జపాను అధికారులు ప్రకటించుచున్నారు.

చైనారక్షణ స్థానములన్నింటిలోకెల్ల హాంకాంగు చాల బలమయినది. ఇంత బలమైనది జపానువారి స్వాధీనమగుట గొప్పవిశేషము.

## జర్మనీకొరకు ప్రాణములనైనను త్యజించెదము.

7 తేదీన జర్మనీలోని 42 వేల కార్మికులు, స్త్రీలు పురుషులు గల సమావేశమందు హిట్లరు ఉపన్యసిస్తూ "మీ గర్వకారణం ఉత్తరమున, పడమర, తూర్పున మీ ప్రభుత్వమును రక్షించుటకై పనిచేయుచున్నారని" చెప్పెను.

అంతట కార్మికులు తమ సంసిద్ధతను ప్రకటించుచు జర్మనీకొరకు పనిచేయుటకు ప్రాణములైన సమర్పించుటకు సిద్ధముగ నున్నామని తెలుపుచు పాటపాడిరి. అనేక జాతీయ గీతములు పాడి హిట్లరుకు జోహారులిడుచు తమ సంతసమును వెలిబుచ్చిరి.

# కలిగీ దరిద్రం

దీనికి కారణం ప్రభుత్వపరిపాలనా విధానమే. ప్రభుత్వపరిపాలనకు ఏర్పడ్డ కారణవర్గములగాని ప్రభుత్వవిధానమును మార్చుటకు ఏర్పడ్డ ప్రజలలో ఏర్పడే పార్టీవిధానములలోగాని మంచి రాజకీయసిద్ధాంతములను బట్టి ఈ సంకెళ్ళ దరిద్రం ... తొలగించుకోవాలి.

ప్రపంచమంతటా ఇప్పుడు వివిధ దేశాలలో పాలిస్తున్న రెండు ప్రభుత్వవిధానాలున్నవి ... దేశాల సామ్రాజ్యవాదం కాపిటలిజము (సామ్రాజ్యతత్వం)తో ఏర్పడిన పద్ధతిలో నడుస్తున్నది. ఈ పద్ధతిలో "కలిగీదరిద్రం" అతిశయించింది.

సామ్రాజ్యతత్వప్రభుత్వానికి అండగా ధనికవర్గంవారు ధనికవర్గంయొక్క ... ఈ ధనికవర్గంలో రెండు తెగలున్నాయి. ఒకటి భూస్వామ్యదారపరాయణులు ... [illegible]

## శనివారపు సుబ్బారావు.

[illegible]

తత్వములోను, ఫాసిస్టు తత్వంలోను, హింసాతత్వముగాను కూడా వుందని ... సామ్రాజ్యవాదం ఎక్కడైనా ఒకరిని ఒకరు ... కమ్యూనిజము లోను సోషలిజములోను హింసాతత్వం వుందని ... చూపించండి.

అంతర్జాతీయ కమ్యూనిజముగాని, అంతర్జాతీయ సోషలిజముగాని ఒకే తోవతో ... రాజ్యాలను ... ప్రచారము అంతర్జాతీయ కమ్యూనిస్టు సంఘంలోని ... వప్పుకుంటున్నారు.

సోషలిజం ప్రచారం ఆగుటలో రెండు రకాలున్నాయి. ... [illegible]

## ముఖ్యాల ఎస్టేటు

### ఎవరన్నా చెప్పగలరా?

ముఖ్యాల ... భూములు ... మాన్యాలు ... ఎవరన్నా చెప్పగలరా!

* * *

రైతులకు జమీందారుకు ... ఎవరన్నా చెప్పగలరా!

* * *

... జమీందారు ... [illegible]

... ఎవరన్నా చెప్పగలరా!

* * *

ఎస్టేటులో ... రైతు ... ఎవరన్నా చెప్పగలరా!

—ఒక రైతు.

[illegible]

దీనిని రేపు 14-వ పేజీలో చూడుడు.

# కాంగ్రెస్‌లో దౌర్జన్యము

—గాంధీజీ.



## గాంధిగారి వ్యాసం.

[అమృతబజారు పత్రికలో కాంగ్రెసులో దౌర్జన్యం పెరిగిపోతుందా! అనే శీర్షికలో మహాత్ముడు వ్రాసినాడు. ఆ వ్యాసం మన పత్రికలో కూడా ప్రకటించాము. ఆ వ్యాసం దౌర్జన్యంతో కాన్పరెన్సు పికెటింగు కస్తూర్బా గోడలాగ అడ్డంగా నిలబడి దానిని ఆ వ్యాసానికి చాలమంది గాంధిగారిని విమర్శించారు. గాంధిగారు నిలకడలేని మనిషి మాటలు కలవాడని నిందించారు.

అందుకు గాంధిగారు - హరిజన్ యిలా జవాబిచ్చారు హరిజన పత్రికలో.]

నా విద్యార్థి దశలో - అయితే నాకింకా విద్యార్థిదశ అంతరించాలేదు. ఇంకా పరీక్షలన్నీ అయిపోలేదు-

కాని-

నేను చదువుకొనే కాలంలో ఎమర్సన్ వ్రాసిన వాక్యాన్ని యింతవరకు మరచిపోలేదు.

ఆ వాక్యానికి అర్థం-

ఎంతసేపు ఒకటే పట్టుకొని వేలాడాలి అనడం అది అల్పబుద్ధుల మెట్టవేదాంతం.

అయితే ఎంతసేపు ఒకటే పట్టుకొని వ్రాసినవే మెట్టవేదాంతం కాదు కాబట్టి నేను అల్పబుద్ధిని కాదు. దానికి అదే జవాబు.

* * *

## పికెటింగులో దౌర్జన్యం.

నేను పికెటింగుచేసే స్థలాల్లో మనుష్యుల్ని పోనీయకుండా గోడకట్టి పికెటింగు చేయడం దౌర్జన్య మన్నందుకు-

మరిమి కపాడు సత్యాగ్రహ సమయంలో. అది మరచిపోయారా!

అది దౌర్జన్యంకాదా అని వ్యాఖ్యానించేస్తూ అప్పుడు చేసినదానికి యిప్పుడన్నదానికి భిన్నంగాను భేదంగా వుందని భావించారు.

నిజంగా అలాగే భావించినట్లయితే యిదివరకు వ్రాసింది కొట్టివేసినట్లుగా తలంచవలసి వుంటుంది-

కాని నా శరీరం ఏండ్లుమీరిన కొలది క్షీణదశ పొందుతూవున్నాను. బుద్ధి క్షీణించి పోవటానికి బదులు అంతకంతకు వికాసమవుతూ పరిపూర్ణత పొందుతూవున్నట్లు తలుస్తాను. పైకి స్పష్టంగా వున్నా లేకపోయినా నాకు మనసులో స్పష్టమైన భావాలే వున్నవి-

నా వాదం కాంగ్రెసువాళ్ళకు మనస్కరించకపోతే వాళ్ళు నిరాకరించవచ్చు.

అంతేకాని అపార్థాలు కల్పించకూడదు.

అయితే ఇలా నిరాకరించితే శాంతియుతమైన పికెటింగు సూత్రాలు వుల్లంఘించినట్లవుతుంది.

ఇదివరకు నేను చెప్పిన దానికి యిప్పుడు చెప్పతూవున్నదానికి ఎంతమాత్రం భేదంలేదు.

## దక్షిణాఫ్రికా శాసనధిక్కారం

దక్షిణాఫ్రికాలో శాసనధిక్కారోద్యమం నేను నడిపిన ప్రథమంలో నా అనుచరులు పికెటింగు విషయం చర్చించగా తేలింది గోడగా నిలబడి పికెటింగుచేయమని.

జనమంతా కూడా అందుకు సమ్మతించారు.

కాని,

అది దౌర్జన్య విధానమని త్రోసిపుచ్చామ తరువాత పెద్దపెద్ద రాజవీథుల్లో పికెటింగు చేయడానికి జనాన్ని నిలబెట్టేము.

పురుషులకంటే స్త్రీలు అహింసా విధానం అవలంబిస్తారని ఆ పనిని స్త్రీలకు అప్పగించాము.

## పోలీసులు అక్కరలేదు.

కాంగ్రెసుసంస్థ పోలీసులు సహాయంలేకుండా ఎంతటి దౌర్జన్యాన్ని - గల్లంతుకొట్లాటలు అల్లరినైనా ఆపలదు.

అది ఆపలేక తప్పిపోయిందంటే- విఫలత పొందిందంటే మనం విఫలులమవ్వేయన మాట.

ఆ గొప్పకార్యాన్ని చేయడానికి యింకా తగి వుండలేదన్నమాట! కాంగ్రెస్. ప్రతి కాంగ్రెసువారి కాంగ్రెసు వర్కింగు కమిటీకూడా మనం ఎందుకు విఫలులు అయ్యామో ఆలోచించవలసి వుంటుంది.

కాంగ్రెసువాళ్ళు దౌర్జన్య నేరాలు నిరోధించడానికి శాంతిమార్గం అవలంబించుట నేర్చుకొనే వరకు కాంగ్రెసు అహింసా విధానంమీద దృఢమైన విశ్వాసములేకపోతే పోలీసులు సైనికులు లేకుండా గడపడం కష్టం.

కనుక.

కాంగ్రెసులో అన్ని చోటులనుండే అవిధేయత - క్రమశిక్షణోల్లంఘనం దౌర్జన్యంకూడా హెచ్చుతూందన్న వార్తలు వస్తున్నాయి. కాని అవి అపవాదులనుకుంటాను.

## బారువ కాంగ్రెసుసంఘ తీర్మానాలు

30 తేదిన జరిగిన సమావేశంలో క్రిందితీర్మానాలు గావింపబడెను.

(1) బారువ, సోంపేట, పరిసరప్రాంతములలో, చోరీలు, నేరములు, అగ్నిప్రమాదములు ఎక్కువగా జరుగుచున్నందున తీవ్రవిచారణపై పోలీసువారు సరియగు దర్యాప్తుచేసి, నేరస్తులను కఠినంగా శిక్షింపచేయవలెన్ని ఇట్టినేరములు తగ్గకపోవుటకు తీవ్రవిచారణపై పోలీసువారు ఎక్కువ శ్రద్ధతో పనిచేయునట్లు అధికారులు ఆజ్ఞాపించవలెను.

(2) బారువ బాలపాఠశాలల ఉపాధ్యాయులు శ్రద్ధగా పనిచేయుటలేనందున ట్రాన్సుఫరు చేయవలెను.

(3) విశాఖపట్నం జిల్లాబోర్డు విభజింపబడవలెను.

(4) లంచగొండితనమును నిర్మూలింపజేయుటకై మద్రాసు మంత్రివర్గమువారు గావించిన 28-5-38 తేది గల నెం 902 జి. ఓ. కు వారి నభినందించుచు జిల్లాఅధికారులు తమతమ శాఖలలో గల లంచగొండితన నిర్మూలనమునకై అవసరచర్యగొనుటకు తలయు కఠినవుత్తర్వులను ప్రభుత్వంవారు గావించవలెను.

(5) ఈసంవత్సరం ఇచ్ఛాపురం, సోంపేట తాలూకాల ప్రాంతములలో వర్షములులేనందున పంటలు చాలావరకు నష్టపడినందున, ఇందలివిషయమై అవసరమగు విచారణజరిపి రైతులకు పరిహారమిచ్చుట ముఖ్యావసరము.

—కార్యదర్శి.

## ఇండియాలో మతాలవారి జనాభా.

| | 100 కి |
|---|---|
| హిందువులు | 68.2 |
| సిక్కులు | 1.2 |
| జైనులు | 0 36 |
| బౌద్ధులు | 3.6 |
| పార్సీలు | 0 03 |
| మహమ్మదీయులు | 22 16 |
| క్రైస్తవులు | 1.8 |
| అనిమిస్టులు | 2.4 |

## స్థానికసంస్థలు తెలుగులో వ్రాయకూడదు.

పాలకొల్లు పురపాలక సంఘంవారు ఒక కాగితమును తెలుగులోవ్రాసి ప్రభుత్వంవారికి పంపగా, ప్రభుత్వంవారికిన్ని, ఇతర రాజోద్యోగులకున్ను మధ్యజరుగు వుత్తర ప్రత్యుత్తరాలు 28-7-81 తేది గల 1418 జి. ఓ. ప్రకారం ఇంగ్లీషులోనే వుండాలని జవాబిచ్చిరి.


నకలు మందుల చూచి మోసపోకుడు
40 సం॥లుగా ప్రఖ్యాతిజెందినది. కేవలముబాధనిర్మూలిని.

అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పుల మాన్పును, వాయుపోటులను బాపును, పార్శ్వపు నొప్పుల బారద్రోలును, పోట్లపోగొట్టును, తెలుకుల తేదించును, వాపుల రూపుమాపును, దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.




పెరాలిసిస్ క్యూర్

ప దిపోయినకాళ్లు చేతులను బాగుపర్చును.
క్ష యించిన అవయవములను చక్కజేయును.
వా తమునెల్ల ధ్వంసమొనర్చును.
త క్షణమే గుణమునిచ్చును.
ము ఖ్యమైన మందని వేనోళ్ల చాటినది.
న యమగుటకు పెట్టి సందియములేదు.
కు దరని జబ్బులను సహితము కుదుర్చును.

వారంమందు వెల రు 5-0-0 లు.
డాక్టరు. బొనర్ణా కేశవులు,
దక్షిణ స్వామిపేట, పంతపేట, నెల్లూరు.

# వివిధ వైద్య పరీక్షలకు మదరాసుకు పోనవసరములేదు.

సరసముగ — నెల్లూరునందే — శాస్త్రయుక్తముగ అన్ని పరిశోధనలు చేయబడును.

## రామానుజ పరిశోధనశాల,

రాయజివీధి - నెల్లూరు.

నెత్తురు - మలము - మూత్రము - గళ్ళ మొదలగునవి అన్ని యీ వివిధ వ్యాధులకు పరిశోధనలు శాస్త్రయుక్తముగ - నమ్మకముగ - సరసముగ - జరుపబడును. దీనివలన వ్యాధి నిదానము (కనుగొనుట) అతిసులభము. ఇక చిన్నవాటికి మదరాసుకు పోవలసిన కాల ధనవ్యయములకు గాని, ప్రయాసలకు గాని అవసరములేదు

రామానుజ పరిశోధనశాల,
రాయజివీధి —నెల్లూరు.




## సర్వసుధ

నపుంసకత్వమును బలహీనతను నశింపజేయును. కండపుష్టిని ధాతువృద్ధిని కలిగించి శరీరమునకు మిక్కిలి బలమును చేకూర్చును.

1 నెలకు 60 మాత్రలు రు10-0-0 లు.

## స్త్రీసుధ

స్త్రీల సమస్త వ్యాధులకు
20 సంవత్సరములనుండి మా అనుభవములో నున్నది.
హైలు పరిగ శాకుండుట, బురుతరాల, తెలుపు బట్ట.
హైలు అధికముగ అగుట మొదలగువానికి
1 నెలకు 1 తులం రు 3-0-0 లు.

N B. ఇంకను 250 రకముల ఔషధములును, మరికొన్ని అద్భుత మందులును, మాచే రచింపబడిన ప్రసిద్ధములగు ఆయుర్వేద గ్రంథములును మాకడ దొరకును.

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
బెజవాడ.

మా అనుభవమందులకును గ్రంథములకును ప్రసిద్ధమగు ప్రతిపాపులో ఱు ఆడుగవలయును.

నెల్లూరులో
## సూరం శ్రీరాముల హోటల్

## ప్రిక్క వీధికి మార్చబడింది.

పై భోజనహోటలు ప్రిక్కవీధిలో జొన్నలగడ్డ వెంకటసుబ్రహ్మణ్య సిద్ధాంతిగారి యింటిలోకి మార్చబడినది.

సూరం శ్రీరాములు.

## మదన కామేశ్వర లేహ్యం




ఇది మిక్కిలి వీర్య వృద్ధిని, బలమును కలిగించుటలో యుత్తమ మందు. మేహము, నిశ్శక్తి, నిస్సత్తువ, కుష్ఠనష్టము, మొదలగువాటిని ఖండించి, ధాతువృద్ధిని కలిగించుటలో అమోఘమయినది. 2 డబ్బీలు చాలును.

20 తులముల డబ్బీ రు 1-4-0.
వి. పి. 0-7-0 శ్యాల్లాగు యుచితం.
పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిడెపి, నెల్లూరుజిల్లా.

బలహీనమైన నరములకు శక్తి కలిగించుటకును, రక్తపుష్టి కలుగ జేయుటకు, ముఖవికాసము యిచ్చుటకు పండిట్ డి. గోపాలాచార్యులవారి జీవామృతము సాటిలేనిది. జీవామృతము నూతన జవసత్వముల కలిగించి సౌఖ్య మనుభవింప జేయును.




## జీవామృతము

ఆయుర్వేదాశ్రమం, పోస్టుబాక్సు 287,
మద్రాసు.

### జీతముపై ఏజంటు కావలెను.

నెల్లూరుకు మంచిపలుకుబడి, సమర్థతగల ఏజంటు కావలెను. ఇంగ్లీషు చదివినవారికి యివ్వబడును. నెల 1-కి జీతము రు 15 లు రు 25 లు వరకును ప్రకటింపను లేదు. సెక్యూరిటీ అవసరములేదు.
వివరములకు:- రహమతుల్ అండ్ కో.,
ట్రంకురోడ్డు, నెల్లూరు.


జమీన్ రైతు —
ఇకను— 20 పేజీలు రు 4 లు చందా-
అడ్రసు:—
"జమీన్ రైతు" — నెల్లూరు.

Printer Publisher and Editor,
N. V. Ramanaidu, Zamin Ryot
Power Press,
168 Danduvari St. Nellore